# GOVT DEGREE COLLEGE FOR WOMEN - GADWAL

## Department: Economics

## TOPIC: Fieldtrip

## Paddy Crop - Agriculture

BY
lecturer sign
BY

S. J. [signature]
Principal

PRINCIPAL
Priyadarshini
Govt. Degree College For Women
GADWAL - 509 125.





వరిపంటపై వివరణ





# భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నుముకవంటిది

ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం రంగం యొక్క పాత్ర చాలా కీలకమైనది. వ్యవసాయ రంగం ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక వంటిది. ఈ రంగం యొక్క ప్రభావం ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద ఉంటుంది. వ్యవసాయం జీవన ఆధారమే కాకుండా ప్రజల సంస్కృతి మరియు జీవన విధానములో అంతర్భాగంగా ఉన్నది. ఏ దేశంలోనైనా ప్రారంభంలో వ్యవసాయం రంగం ప్రముఖ స్థానంలో ఉంటుంది. ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం రంగం యొక్క పాత్ర ఈ క్రింది విధంగా ఉంటుంది.

## 1. వ్యవసాయం - స్థూల దేశీయ ఉత్పత్తి (జాతీయ ఆదాయం) :-

జాతీయ ఆదాయంలో సగ భాగం వ్యవసాయం రంగం దాని అనుబంధ రంగాల వాటా స్వాతంత్ర్యం కంటె పూర్వము ఇది సగానికంటే ఎక్కువ ఉండేది. ప్రస్తుతం వ్యవసాయ రంగం యొక్క వాటా జాతీయ ఆదాయంలో క్రమంగా తగ్గుతున్నప్పటికి నేటికి వ్యవసాయం, దాని అనుబంధ కార్యక్రమాల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూరుతూనే ఉంది. ఇంగ్లాండ్ 2%, అమెరికా 3%, కెనడా 4% ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినపుడు జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా ఎక్కువగానే ఉన్నది.

4. వ్యవసాయం - ఆహార వస్తు ఉత్పత్తి :- పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడే ఆహార పదార్థాల వ్యవసాయ రంగం సమకూరుస్తుంది. దానిని దృష్టిలో ఉంచుకొని హరిత విప్లవం తీసుకొని రావటం జరిగింది. దాని వలన ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమంగా పెరిగినవి. ఇప్పటికి మనం ఆహార పదార్థాల విషయంలో స్వయం సమృద్ధి సాధించాం.

5. పారిశ్రామిక వస్తువులకు డిమాండ్ :- భారతదేశంలో మొత్తం జనాభాలో 70% మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తుంటారు. గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి వ్యవసాయ రంగ అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. వ్యవసాయిక ఉత్పాదకత పెరిగి విక్రయం కాగల మిగులు పెరిగినట్లయితే పారిశ్రామిక వస్తువులకు డిమాండు ఏర్పడుతుంది.

6. వ్యవసాయం - విదేశీ వ్యాపారం :- భారతదేశ విదేశీ వ్యాపారంలో వ్యవసాయ రంగం ప్రముఖ స్థానం ఆక్రమిస్తుంది. ప్రపంచ వ్యవసాయ ఎగుమతులలో భారతదేశము 2.15% కలిగి ఉంటుంది. ఎగుమతులలో తేయాకు, నూనె గింజలు, సుగంధ ద్రవ్యాలు, పొగాకు మొదలైన వస్తువులు ఎక్కువగా జరుగుతున్నాయి. 1950-51 లో మొత్తం ఎగుమతులలో వ్యవసాయం రంగం యొక్క ఎగుమతులు 70% ఉండేవి. 1960-61 లో 44% ఉంటే 2010-11 లో 13% తగ్గెను. 2020-21 లో 18% నికి పెరిగెను.

7. పోషకాహారాన్ని అందించటం :- మనకు కావలసిన పోషకాల్లో 52.0 శాతం మేరకు వరిని వినియోగించటం వల్ల లభిస్తోంది. మిగిలిన 48.0 శాతం పోషకాలు మనకు లభించాలంటే పాలు, గుడ్లు, చేపలు, పండ్లు, కూరగాయలను వినియోగించవలసి ఉంటుంది. ఈ ఉత్పత్తులను పెంచటం, ప్రజలకు అవి అందుబాటు చూపటం వ్యవసాయరంగం యొక్క అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. అప్పుడే పిల్లలకు, ప్రజలకు సంపూర్ణ

Govt. Degree College For Women Gadwal.

DEPT: OF ECONOMICS

TOPIC : Field trips